పిల్లల పెంపకం

కామేశ్వరరావు ప్రొద్దున్నే కాఫీ త్రాగి ఆఫీసు ఫైల్సు తన ముందు వేసుకొని—సిగరేటు ముట్టించడానికి అగ్గిపుల్ల గీయగా వున్న ఒక్క అగ్గిపుల్లా తుస్‌మని ఆరిపోయింది. అగ్గిపెట్టెను వూపి పెదవి విరిచి కిటికీగుండా విసిరిపారేశాడు. వంటింట్లో వున్న అగ్గిపెట్టె తెచ్చేందుకు లేవబోయి—గడియారంవంక చూశాడు.

"అరె అప్పుడే ఎనిమిది దాటిందే—" లేచే వుద్దేశ్యాన్ని విరమించుకొని ఫైల్సుకు కట్టియుండే ఎర్రటేపును విప్పుతూ—వరండాలో కూర్చొని ఆడుకుంటున్న కూతురును కేకేశాడు.

"అమ్మాయ్ లీలా-కొంచెం యిటురా-"

లీల తన చెల్లెలు పాపతో ఆడుకుంటూ వుంది. తండ్రి పిలుపు బొమ్మలకు గుడ్డలు కడుతున్న లీలకు వినబడలేదు.

"లీలా—మళ్లీ పోదువుగాని కొంచెం యిటు రా—"

"ఎందుకు నాన్నా!"

"కొంచెం అగ్గిపెట్టె తెచ్చిపెట్టు-"

"ఎక్కడుంది—"

"వంటింట్లో - అమ్మ నడుగు యిస్తుంది" కామేశ్వరరావు అవసరమైన ఫైలును బయటికి తీశాడు.

"నీవే అడుగు. యిస్తుంది -"

"నేను పని చేసుకుంటున్నా - మీ అమ్మకూడా దొడ్లో ఏదో పనిచేసుకుంటూ వుంది. కొంచెం పట్టుకరా - నీ ఆట ఎక్కడికి పోదులే—"

"అబ్బా!, ఏంది నాన్నా నీది మరీనూ - పాప తెస్తుందిలే."

"పాప తేలేదు. ఇంతకూ నీవు తెస్తావా లేదా?"

"ఏం పోదు నాన్న నీది. పాప వీటినంతా పాడుచేస్తుంది."

"చెయ్యదులే - పో—" కామేశ్వరరావు ఫైల్‌పై నోటు వ్రాయడం ఆరంభించాడు. లీల అగ్గిపెట్టెకోసం వంటింట్లోకి పరుగెత్తింది. ఆ విసురులో గాజులోటా ఆమె కాలికి తగిలి పగిలిపోయింది.

"ఏమిటే పగులగొట్టావ్—" బొగ్గుల కుంపటినుంచి కూర దింపుతూ లీలవైపు చూసింది కమలమ్మ.

"నాన్న అగ్గిపెట్టి తెమ్మన్నాడే—"

"అయ్యయ్యో! మాణిక్యమంటి లోటా ముంటపాగలు జేశావుగదే. నీ మిడిమేలం మండిపోను." పగిలిన లోటావైపు చూస్తూ అన్నది. కామేశ్వరరావు వ్రాయటం ఆపి వంటింటివైపు దృష్టి మరలించాడు.

"నాకు కనబడలేదే అమ్మా!"

"ఎట్లా కనబడుతుంది. కళ్లు నెత్తిమీద వుంటే."

"కానిచ్చి అగ్గిపెట్టీవె - పోవాల"

"ఎక్కడికి పోవాల్నే - నీ ఆట అధ్వాన్నంగాను. మాణిక్యమంటి లోటా నీ మొహాన పెడితినే."

"ఏమిటే - మళ్ళీ రాగాలు ప్రారంభించావు." కామేశ్వరరావు యిక భరించలేక వంటగది వాకిట్లోకి వచ్చాడు.

"ఏమిటో కనబడటంలేదూ - మాణిక్యమంటి లోటా."

"యిక చాలించు చూడక తగిలింది కామాలు - అదుగో - అగ్గిపెట్టె - తీసుకో - నిన్నే లీలా."

"అట్టా పిల్లల్ని నెత్తినేసుకోబట్టే మరీ మీరిపోయారు."

లీల తెచ్చిన అగ్గిపెట్టెను అందుకొని -

"పరంధామయ్య"

"మీరిపోతారులే - వకటే నస - అసలా లోటా వాకిట్లో ఎందుకుబెట్టావ్. కామేశ్వరరావు సిగరెటు వెలిగిస్తూ అని కుర్చీవైపు నడిచాడు. లీల వరండాలోకి పరుగెత్తింది.

"ఇంత అన్యాయపు బిడ్డలని నాకేం తెలుసు - వీళ్ళతోందర షాడుగాను."

"ఆ కూతలే వద్దనేది - "కుర్చీలో కూలబడి ఫైల్ అందుకొన్నాడు.

"ఏం కూతలు -"

"అవే - పాడుగాను - అన్యాయంగానూ -"

"పిల్లల్ని ఏమీ అనకుండా చేయకుండా-మీది మరీ ఆగడం అయిపోయిందే -"

కామేశ్వరరావు విసుగుతో ఫైల్‌ను స్టూల్‌పై వేసి.

"ఏదో అనకుండా వుండలేవన్నమాట. అనకుండావుంటె వచ్చే చిక్కేమిటో కాస్త చెప్పు. ఎన్నిసార్లు చెప్పినా - పిల్లల్ని ఏవిధంగా పెంచాలనో నీకు అర్థం కావటంలేదు. నీ వనేమాటలు వాళ్ళకి పట్టుబడతవని తెలియదూ - లీల యిప్పుడేమందో తెలుసా...ఏంది నాన్నా నీది వుత్తపోడు అంది. "పిల్లల్ని తిట్టడం అంటె నీకు మహా సరదా! అదే అలవాటై - ఆ మాటలు పిల్లలు నేర్చుకోడం - అంతటితో ఆగుతుందా? పిల్లలు - నీవూ మీలో మీరే తిట్టుకోడం ప్రారంభిస్తారిక. నీ చేష్టలు చూస్తుంటే నాపరువు తీసేట్టున్నావు. ఏదన్నా తప్పు చేస్తే చురుకుముట్టా ఒక్క దెబ్బ వెయ్యి. అంతేగాని వూరికే నసగొడుతూ, వాగినదానివల్ల ప్రయోజనం. వాళ్ళకా తిట్టులంటె యిక ఒక లెఖ్ఖ కూడా వుండదు. అంతకంటె భయంకూడా పోతుంది. ఆఖరికి పిల్లల్ని రోషంలేని మొద్దులుగా తయారుచేసేట్టు వున్నావు."

"అదేమిటంటె నా యెదాన పడండి. యీ పాడుకొంపలో అటాన్న చాకిరిచేసి నాగుట్ట గూలుతుంటె - ఈ దిక్కుమాలిన పిల్లల పోటొకటి. ఆ సుబ్బమ్మ పిల్లలు చూడ ముచ్చటేస్తూ వుంటారు. యీ పాడు రాత నా వక్క మొహాన్నే రాశాడేమొ - ఏమైనా పుణ్యంకొద్ది బిడ్డలన్నారు."

"ఆ వాగుడే మానమనేది. సామెత లేకుండా - వూతపదం లేకుండా నీకు మాట్లాడటం చేతకాదు. అవంటేనే నాకు వళ్లు మండిపోతుంది."

"మండ కేం జేస్తుంది. అన్ని అమర్చిపెట్టేవాళ్లుంటె—"

"అమర్చిపెడుతుంటె యీ మాటలన్ని అనాలన్నమాట. సరె యిక చాలించు. నాకు బోలెడు పనుంది. వృధాగా నా టైమంతా పాడుజేశావు."

"యీ పొయ్యి మండక యట్టా బొగ్గలవుతుంటె—ఏందమ్మా నాకీ పోడు."

"ఛా! ఛా! నీ జన్మ యింత. యీ కొంపలో వుండేదానికంటె ఎటన్నా దేశాంతరం పోవడం మేలు—"

"మీ బదులు నేనే పోతానులెండి. అప్పుడు తెలుస్తుంది"

"ఏం మహా బెదిరిస్తున్నావే—"

"బెదిరించే పనైతే మీ రెండు కిట్టా చిందులు తొక్కుతారు. పిల్లల నేమన కుండా - కసరకుండా - తిట్టకుండా ఏ ఆడ కూతురు చేస్తుందో—ది న మూ యి దే పోదా - ఎంత నా రాత రాళ్ళపొడైతే మాత్రం."

"ఎక్కడ నేర్చావే యివన్నీ. ప్రాస లేని మాట వక్కటి రాదే నీనోటిగుండా - ఎవరు పెంచారో గాని వాళ్ళకు దండం పెట్టుకోవచ్చు."

"పెంచి నోళ్ళే మొ శా గా నే పెంచారు... పెంచి..."

"నా నెత్తిన దోచారు - అనుభవించరా అని."

"వాళ్ళే గనుక ఆదుకోకుండా వుంటె అనుభవించేవారే"

"ఏంది వాళ్ళు ఆదుకొన్నది. నీవల్ల నా జీవితమంతా ధ్వంసమైపోయింది. బండెడు చాకిరి చేస్తున్నా సుఖం లేదు—"

"నేనేగా అష్టైశ్వర్యాలు అనుభవించేది. యీ పాడుకొంపలో వక్క క్షణం తీరక లేకుండా చేసినా చీవాట్లు తప్పటం లేదు."

"అంత కష్టంగా వుంటే పోరాదూ-"

"ఎక్కడికి పొయ్యేది. అలా పొయ్యే దాన్నయితే మీ చేత యిన్నిమాటలు ఎందుకు తింటాను."

"పోకపోతే చచ్చినట్టు పడుండు. నీ యిష్టం వచ్చినట్టు వాగుతూ యీ యింట్లో వుండటానికి వీల్లేదు. యీ రోజు నా పనంతా పాడుచేశావ్. ఆఫీసరు ఎన్ని చీవాట్లేస్తాడో నీకేం తెలుస్తుంది. పెధవ కోటాకోసం నానా హంగామా చేసి - నువ్వు ఏడ్చి, యితరులను ఏడ్పించి - ఎందు కొచ్చిన రద్ది యిదంతా — చుట్టుపక్క లోళ్లు నవ్వటానికి తప్ప."

"నవ్వనీ — వాళ్ళ పళ్ళే బయట పడ తాయ్. అయినా ఎంచుకుంటె మంచాని కంతా కంతలేలే."

"ఇక చాలించు కమలా! నాకు బోలెడు పని వుంది. పోనీ నామీద దయుంచి యైనా—"

"ఏందబ్బా యిది. బుద్ధి గడ్డి తిని లోటా పగులగొట్టావుగదే అన్నాను. దానికింత రాద్ధాంతమా - ఎంత నా రాత అన్యాయపు రాతైతే మాత్రం."

"నీ రాత గాదు. నా రాత. నిన్ను అనడ మంతా నా తప్పే. వక్కసారి పక్కలిరుగ కంటే—"

"ఎందుకు తన్నుతావ్. తన్నడానికి నాకు నీవేమీ పెట్టడం లేదు. యింకా

"పిల్లల్ని ఏమీ అనకుండా చేయకుండా మీది మరీఅగడం అయిపోయిందే"
"ఏదో అనకుండా ఉండలేవన్నమాట."

నేనే యీ గతిమాలిన కొంపకు కొడుతు న్నాను. ఆ యింటి బాడుగే కూడేసుకుంటే ఏడాది కొక దండ చేయించుకొనేదాన్ని"

హఠాత్తుగా కప్పు నెత్తిపై కూలినట్ట యింది కామేశ్వరరావుకు. కొస్త తమా యించుకొని—

"అవును కమలా! నిజమే. ఆ యింటి బాడుగ నీది. నాది కాదు" అంటూ రెండు

★ పిల్లల పెంపకం ★

చేతులతోను తల పట్టుక కూర్చొన్నాడు. వంటింట్లో కమలమ్మ గొనిగే మాటలు అతనికి శూలాల్లాగ గుచ్చుకుంటున్నయ్. పట్టరాని కోపం వస్తుంది. పోయి తన్ని వస్తామా అనుకుంటాడు. "తన్ని మాత్రం ప్రయోజనం. మరింత రెచ్చుతుంది. పిల్లలు ఏడుస్తారు. చుట్టుపక్కలుండే జనం మూగుతారు. ఎంత అసహ్యం......గతిమాలిన కొంప. ఎంత అహంభావం. తానేదో యిస్తుండబట్టేగా ఆ మాటన్నది. రేపు మనిఆర్డరు రాగానే విసిరిపుచ్చి మొహాన పారేస్తాను. జీతం చాలదు. పోనీ ఏలాగో సరిపెట్టుకుంటాను. పేలికలు వేసుకొని తిరుగుతాను. వుత్త కాఫీ తాగుతాను. సినిమాలకు పోను. సిగరెట్లు ముగించి బీడీలు కాలుస్తాను. ఎన్ని అవస్థలుపడ్డా దాని డబ్బు వక్క దమ్మిడి తాకను...పిల్లలపై ఎప్పటి మాదిరిగా అరుస్తుంటుంది. అప్పుడేం చేయాలి. ఏమన్నా అంటె రెచ్చుతుంది. రెచ్చి అట్టనే మాట్లాడుతుంది. పిల్లల్ని దగ్గరకు తీస్తాను. అంతే—ఆ మనిషితో యికేమీ మాట్లాడను. అప్పుడే కాదు - ఎప్పుడూ పలకను. పలకరించినా వూ అనటమే గాని పలక్కూడదు. ఇదివరకెప్పుడన్నా వక్క పూట పలక్కుండావుంటె - రెండోపూట అతి వినయం చూపించేది. పలికేప్పుడుకంటె పలకనప్పుడే ప్రాణానికి హాయిగా వుండేట్టుంది. ఇప్పుడీ సాకుతో పలకటం ముగించి, రేపు పదో తారీఖు యింటిబాడుగ పైకంరాగానే దాని మొహాన పారేస్తే - తర్వాత చూస్తాం—"

ఇంతలో గడియారం టంగుమని గంట కొట్టడం ప్రారంభించింది. కామేశ్వరరావు అదిరిపడి గడియారంవైపు చూశాడు. చిన్నముల్లు పదిపై వుంది. లేచి చొక్కా తీసి - తుండుగుడ్డ భుజాన వేసుకొని స్నానం చేయడానికి దొడ్డోకి వెళ్ళాడు. పొయ్యిమీద నీళ్లు పెట్టి వున్నా - భావిలోంచి నాలుగు చేదలు తోడుకొని - స్నానం చేస్తూవుండగా "వృధాగా నీళ్లు మరగకాశానే" అని కమలమ్మ అనటం వినబడింది. దానికేమీ సమాధానం చెప్పకుండా - స్నానంచేసి-వళ్లు తుడుచుకొని, పంచకట్టుకుంటూ వుండగా - కమలమ్మ పీటవేయడం - మంచినీళ్లు పెట్టడం- ఆర్భాటంతో చేయసాగింది. "అమ్మాయ్-లీలా-పాపేది. అన్నం తిందాంరా - కామేశ్వరరావు పీటమీద కూర్చుంటూ పిల్లల్ని పిలిచాడు.

"వాళ్ళు తర్వాత తింటారులెండి. మీకు టైమయినట్టుంది."

"పాప రాలేదునాన్నా - మేము కొంచెం తాలి తింటాంలే-" "ఆటల్లో మునిగిపోయింది లీల. కామేశ్వరరావు భోంచేసి ఫైల్స్ తీసుకొని ఆఫీసు కెళ్ళాడు.

మరునాడు యింటిబాడుగ తాలూకు పైకం ముప్పైరూపాయలు మనిఆర్డరు వచ్చింది.

"అమ్మాయ్ లీలా - యీ డబ్బు మీ అమ్మ చేతి కియ్యి - యింటిబాడుగదని చెప్పు." కామేశ్వరరావు లీలచేతికి డబ్బు యిచ్చాడు.

"నా చేతి కెందుకే - గుడ్డలకొట్లో బాకీకి చెల్లేయమని చెప్పు."

"ఇంటిబాడుగ పైకమంటె-గుడ్డలకొట్లో చెల్లేయమంటుందేం - రేపొద్దున మళ్ళీ యీ గతిలేని కొంపకు పెట్టానని అంటానికా - ఆ డబ్బు వక్క దమ్మిడి నాకు వద్దు—"

"సరే. నేనే పంపిస్తాలే—"

"పంపించుకో, పంపించుకోకపో. యిక మీదట నా డబ్బు పెట్టానని వాగితేమాత్రం వొప్పుకొనేది లేదు—"

"వొప్పుకోబాకండి. అంత నిష్కర్షగా వుంటె - అది నా గుడ్డలతాలూకు బాకీమే గదూ. నా డబ్బుల్లోనే యిచ్చేస్తాను."

"సరే నీ యిష్టం." అంటూ వీధి కెళ్లాడు కామేశ్వరరావు.

ఆ రాత్రి కామేశ్వరరావుకు అన్నం పెడుతూ "ఏమండి, నేనేం చేశానని - అలా పిలిచినా పలక్కుండా - కాస్త చెప్పండి." అంది కమలమ్మ.

"ఏమీ లేదు—"

"ఏమీ లేకపోతే - అలా యెందుకయిపోతారు. ఏదో వుంది. చెప్పండి—"

"ఏమీ లేదంటె - ఏమీ లేదు." కోపంతో అన్నాడు.

"ఎప్పుడూ లేంది - ఆ కోపం. ఎక్కడ కూర్చున్నా - మాట పలుకు లేకుండా - ఎప్పుడన్నా వుందా - ఎందుకో చెప్పండి. మధ్యాహ్నం ఎంతసేపు ఏడిశానో మీకేం తెలుసు - అంతా నా కర్మ—"

"మళ్ళీ బూరగ ఎత్తుకున్నావా, ఏం లేదంటూవుంటె. యిక వాగితే లేచి పోతాను."

"మీకంత కష్టంగా వుంటె ఎందుకు మాట్లాడుతాను—" కమలమ్మ కళ్ళల్లో

రాబోవు ఆటల పోటీకి



అమృత
రక్త శుద్ధి
ద్రావకము.

ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రమకరమైన ఆటలను ఉద్రేకపూరితమైన క్షణాలను విబ్బరంగా అలసట పొందకుండా నెగ్గటానికి అతడికి సహాయపడుతుంది.

355-A E.

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాస్.

తమిళనాడుకు ఏజెంట్లు:
ఒరిస్సా, నైజామ్స్, మైసూరు, ఆంధ్రజిల్లాలకు.
సీతారామా జనరల్ స్టోర్సు.
బరహంపూరు - సికిందరాబాదు,
బెంగుళూరు - బెజవాడ - మధుర.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహముచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

★ పిల్లల పెంపకం ★

నీళ్లు తిరిగినయి. కామేశ్వరరావు గబగబా రెండు ముద్దలు మింగి మంచంపై వాలాడు.

నాలుగు రోజులు గడిచిపోయినా - కామేశ్వరరావు తన పట్టు వదల్లేదు. కమలమ్మతో పలక్కుండా ముభావంగా వున్నాడు. ఆమె అప్పుడప్పుడూ పిల్లల్ని కసిగినా - భర్తమాట వినడంతోటే మానేశేది. కామేశ్వరరావు తనతో పలక్కుండా యిన్నిరోజులుండటం యింతకుముందెప్పుడూ జరగలేదు. ఇక పలకడేమోననే దిగులుతో - ఆమె వక పూట తిండి గూడా మానేశింది. దానికి కూడా కామేశ్వరరావు లొంగలేదు. తన జీవితంలో ఎప్పుడూ లేంది - కమలమ్మ యిప్పుడు నిజంగా భయపడసాగింది.

పక్కింటి సుబ్బమ్మ వంగోలు కు పోతుంటే - తన తల్లిని త్వరగా రమ్మనమని చెప్పిపంపింది. ఆమెకోసం ఎదురు చూస్తూ దిగులుగా వుండసాగింది. సుబ్బమ్మ ఏం చెప్పిందో ఏమో - యెకాయెకీన కమలమ్మ తల్లైన లక్ష్మమ్మ బయలుదేరివచ్చింది. విషయమంతా అడిగి తెలుసుకొని - ఆమె తన కూతురునే నాలుగు చీవాట్లేసింది.

ఆరోజు సాయంత్రం కామేశ్వరరావు వరండాలో పడక కుర్చీలో పండుకొని పత్రిక చదువుకుంటూ వున్నాడు. లక్ష్మమ్మ తలుపువద్ద చాపపై కూర్చొని "ఏం! నాయనా! అమ్మాయి చెప్పిపంపితే వచ్చాను. అదే చెప్పింది విషయమంతాను. దాని ధోరణే అంత - తలతిరిగేటట్లు నేను కూడా చీవాట్లేశాను. నాదగ్గిర పెరిగితే అది అలా వుండేదికాదు. వాళ్ళ నాయనమ్మ మాటలే దానికి పట్టుబడ్డెయ్. మీ మామగారు వుద్యోగంచేస్తూ వూళ్లూళ్ళు తిరగటం, అది దాని నాయనమ్మ దగ్గిరే వుంటూవచ్చింది. ఆ యిల్లుకూడా దాని నాయనమ్మ యిచ్చిందే. కొడుకు కెవ్వరికి యివ్వకుండా - వాళ్ళతో విరోధంకూడా పెట్టుకొని - దానిపేర రిజిస్టరు చేసేసింది. ఏదో సర్దుకపోవాలి నాయనా - అదికూడా యీ నాలుగురోజులనుంచి ఏడ్చిఏడ్చి..."

"ఎవరు ఏడవమన్నారు. తన యిష్టమొచ్చి తాను మాట్లాడితే నాకు కష్టమేసి పలకటం మానేశాను. దానికెందుకు ఏడ్వటం"

"ఎంత తెలివితక్కువదైతేమాత్రం నీవామాదిరి పట్టుబడితే కష్టంగా వుండదట నాయనా—"

"వుండనీ - దానికెవరేం జేస్తారు. నేను వందసార్లు చెప్పాను. పిల్లల్ని వూరికే తిట్టవద్దు అని—ఆ తిట్లైనా రాగాలాపనతో ప్రారంభమయి - ప్రాసలు - అలంకారాలతో సాగిపోతూ - వుండవలసివచ్చె. వాటికి అంత్యమంటూ లేకపోయె. ఆ బాధ పడేదానికన్న..."

"దాని మాటలంతే నాయనా! నాకు తెలుసు. యీ భయం యిక పోదులె. నీకెందుకు. మరలా ఆ మాట లెప్పుడు ప్రారంభిస్తుందో అప్పుడు నాకు కార్డు రాయి. దాని పని నేను చెపుతా—"

కామేశ్వరరావు దానికేమీ బదులు చెప్పలేదు. లక్ష్మమ్మ తన యింటి సంగతులు గొడవగా చెప్పసాగింది అల్లుడికి.

రాత్రి భోజనాలయిన తర్వాత అందరూ తాంబూలం వేసుకుంటున్నారు. పిల్లలు నిద్రపొయ్యారు.

"మొన్న యింటిబాడుగ వస్తే యిచ్చేశారు. యిక తీసుకోరట." కమలమ్మ తన తల్లిపక్కన కూర్చొని భర్తవంక చూస్తూ చిరునవ్వుతో అన్నది.

"నీ వేమంటే యిచ్చేశాడో—ఏం నాయనా! ఏమన్నదేం"

"యీ కొంపకు నేను పెట్టిందే జరగదనో - యేమొ - అన్నది. డబ్బు రాగానే యిచ్చేశాను."

"ఏమే ఆ మాటన్నావూ? యిదెవరి యిల్లే - నీ యిల్లు కాదూ? అయినా నీ యంటి తెలివితక్కువదాన్ని కట్టుకొని యేగేదానికి ముప్పై కొదు యాభైఅయినా యివ్వొచ్చు."

"నీవూ అట్టనే అనవే అమ్మా! నన్నిక సాధిస్తారు. ఆ డబ్బు అప్పుడే గుడ్డలకొట్టోడికి పంపేశానులే—"

"మంచి ఘనకార్యం చేశావు. యికనైనా బుద్ధి తెచ్చుకొని—ఆలోచించి మరి మాట్లాడు—" ★

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిర్బ్రాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.

వి. సి. ఏ. శ్రీకం పెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.

ఆరోగ్యానికీ, సౌందర్యానికీ

కాసినో టాల్కం పౌడరు

ఉపయోగించండి.

ఇది బిడ్డలకు చల్లదనము, హాయినిస్తుంది. మనోహరమైన పరిమళము గలది. చర్మవ్యాధులను నివారిస్తుంది.

నపుంసకతైలం

ఆంగ. నరములు బలహీనతచెంది చిన్నదైనను తిరి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతిచెందిన గ్యారంటీమందు. 1 సీసా రూ 10/- వి పి. రూ 1-0 0.

గర్భనిరోధిని

అనేక వేలమందిచె వాడబడి, నమ్మకంగా గుణంయిచ్చినదని నిర్ధారణ అయినమందు. సంతాన నిరోధమునకు ప్రభుత్వంవారుకూడా ప్రచారముచేయుచున్నారు శరీరారోగ్యముకు ఏమాత్రం భంగంలేని 48 సంవత్సరములు ప్రఖ్యాతి గలమందు స్త్రీలు బహిష్టు సమయముతో సేవించిన యికమీదట గర్భమురాదు. 1 సీసా రు 10/-లు. వి. పి. ఖర్చు రు 1/- కావలసినవారు రు 1/- ముందుగా పంపేది.

డాక్టర్ రత్నం సన్సు మెడికల్ హాల్, మలకపేటబిల్డింగ్సు. హైద్రాబాదు (దక్కన్)